తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

1 మార్చి 2024

సంపుటి : 01

సంచిక :273

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు




**1 నుంచి 9 వరకు ధరణిపై రాష్ట్రవ్యాప్త సదస్సులు**

తరంగాలు -హైదరాబాద్,:

తెలంగాణలో ధరణి సమస్యల పరిష్కారానికి రేవంత్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు సీసీఎల్ఏ మార్గదర్శకాలు సూచించింది. మార్చి ఒకటి నుంచి మార్చి 9 వరకు ధరణి సమస్యలను పరిష్కారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 24వ తారీఖున ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన రివ్యూలో ధరణి అప్లికేషన్లను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా ధరణి కమిటీ కొన్ని సూచనలు చేసింది. తహశీల్దార్, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో కమిటీలు పని చేస్తాయి. టైం లైన్ విధించి

-మిగతా 2 లో

# తెలంగాణలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

**-విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి**




- 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు
- మార్చి 4నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు

తరంగాలు -హైదరాబాద్ :

నిరుద్యోగులకు తీపి కబురు అందింది. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న వారికి తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. డీఎస్సీ నోటిఫికేషన్ ను సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో విడుదల చేశారు. 11వేల 62 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి. గతంలో అప్లై చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్లు మాత్రం రూ.1000

-మిగతా 2 లో

# దమ్ముంటే రాండి మల్కాజిగిరిలో తేల్చుకుందా

- పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం
- కాళేశ్వరంపై నిజాలు చెప్పి గుట్టు విప్పుతాం
- నీళ్లు ఇవ్వలేని దుస్థితితో సర్కార్
- డబ్బుల కోసమే బిల్డర్లకు వేధింపులు
- వారు రోడ్డెక్కడం ఖాయం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



తరంగాలు-హైదరాబాద్,

దమ్ముంటే రండి..మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. అంటూ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలిచి చూపించాలని భారాసకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీకు ధైర్యముంటే సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయండి.. నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి తేల్చుకుందాం అని ప్రతి సవాల్ విసిరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు రూ.2,500 సహా ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని హితవు పలికారు. మాది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంకా గాంధీది ఏం కోటా రేవంత్‌ది పేమెంట్ కోటానా.. అలా సీటు తెచ్చుకున్నందుకు రేవంత్.. దిల్లీకి పేమెంట్ చేయాలి. బ్యాగులు

-మిగతా 2 లో

# వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు



**-ధ్వాజరోహణంతో వేదోక్తంగా ప్రారంభం**

తరంగాలు-తిరుపతి,:

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ధ్వజారోహణ ఘట్టంతో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు స్వామివారికి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి

-మిగతా 2 లో

# కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

- నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు
- పాలమూరుకు కాంగ్రెస్ నేతలు
- పరస్పర విమర్శలతో రాజకీయ వేడి




తరంగాలు హైదరాబాద్,

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్‌కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవ

-మిగతా 2 లో



## మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

వరంగల్,తరంగాలు

తెలంగాణ మహా కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం మహాజాతర హుండీల లెక్కింపు హన్మకొండలోని తితిదే కళ్యాణ మండపంలో గురువారం ప్రారంభమైంది.

-మిగతా 2 లో

## జానపద గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ మృతి



తరంగాలు-హైదరాబాద్,

టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ సినీ, జానపద నేపథ్య గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం

-మిగతా 2 లో

## ధరణి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

(మొదటి తరువాయి)



ఆ లోపు పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేయాలని ఆదేశించింది. కరెక్షన్ చేసిన అప్లికేషన్ల వివరాలను ఎలక్ట్రానిక్స్ రికార్డ్స్ లో భద్రపరచాలని సూచించింది. ధరణి అడ్డం పెట్టుకొని ఆక్రమించిన ప్రభుత్వ భూముల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్, రైతుల పేర్లు తప్పుగా ఉండి ఆగిపోయిన అప్లికేషన్లు, ఫొటో మిస్ మ్యాచ్ వంటి పెండింగ్ అప్లికేషన్లను సత్వరమే పరిష్కరించాలి. అసైన్డ్ ల్యాండ్ ల సమస్యలు పరిష్కరించాలి. పాస్ బుక్ కరెక్షన్స్, పాస్ బుక్ లో మిస్ అయిన పేర్లు సర్వే నెంబర్లు, కాటా మర్జింగ్, ఒక మండల ఆఫీసులో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో కలిపి టీంలు ఏర్పాటు చేయాలి. పెండింగ్ అప్లికేషన్లను మోజుల వైస్ విభజించాలి. అభ్యర్థుల ఫోన్ నెంబర్ల ద్వారా వాట్సాప్ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వెంటనే చేరవేయాలి అని ఆదేశాల్లో పేర్కొంది. అప్లికేషన్లను క్లియర్ చేసే ముందు ప్రభుత్వ రికార్డులో వాటి వివరాలను తప్పనిసరిగా చెక్ చేయాలని ప్రభుత్వం సూచించింది. అన్ని అప్లికేషన్స్ మార్చి ఒకటి నుంచి తొమ్మిది లోగానే క్లియర్ చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్లు పరిష్కరించడం ధరణి సమస్యలపై రివ్యూ నిర్వహించి సీసీఎల్ఏకు రిపోర్ట్ సబ్మిట్ చేయాలని ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.

## వైభవంగా శ్రీకళ్యాణ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జేఈవో శ్రీ వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ, కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4న గరుడసేవ, మార్చి 5న స్వర్ణరథోత్సవం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం జరుగనున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తమిళనాడులోని తిరునిన్రవూరుకు చెందిన శ్రీమద్ రామానుజ కైంకర్య ట్రస్టు ప్రతినిధులు రెండు గొడుగులను కానుకగా అందించారు. ఈ గొడుగులను ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి మరియు సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

(మొదటి తరువాయి)

ర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు– రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్థమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.




# తెలంగాణలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్

(మొదటి తరువాయి)

ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు అన్ లైన్ లో స్వీకరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 చోట్ల ఆన్ లైన్ లో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష తేదీలను త్వరలో ప్రభుత్వం ప్రకటించనుంది. అభ్యర్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 46గా నిర్ధారించారు. కాగా గతేడాది సెప్టెంబరు 6న 5 వేల 89 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటనను ఫిబ్రవరి 28 బుధవారం రాత్రి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా పోస్టులను అదనంగా పెంచి నోటిఫికేషన్ ఇచ్చింది. వీటిల్లో గత కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన 5,089 పోస్టులు కూడా ఉన్నాయి. ఈ పోస్టులకు అదనంగా 4,957 టీచర్ పోస్టులు, మరో 1, 016 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు కలిపి మొత్తం 11, 062 పోస్టులకు కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీచేసింది. డీఎస్ డీఎస్సీ–2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4 నుంచి ప్రారంభంకానుంది. ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థులు దరఖాస్తు ఫీజు కింద రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన నేపథ్యంలో 46 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్షల తేదీలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. త్వరలోనే తెలియజేస్తామని ప్రకటించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. గతేడాది సెప్టెంబరు 6న 5,089 పోస్టులతో జారీ చేసిన డీఎస్సీ ప్రకటన రద్దుకు ప్రభుత్వం ఫిబ్రవరి 28న రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాతపోస్టులకు కొత్తగా ఖాళీలను జతచేస్తూ తాజాగా కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే పాత దరఖాస్తులు చెల్లుబాటులో ఉంటాయని.. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇప్పటిచే ప్రకటించారు. అంటే పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. గతేడాది విడుదల చేసిన డీఎస్సీకి 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించారు. గత దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొనేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. మే నెలలో డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించే అవకాశం ఉన్నది. మొత్తం 10 రోజుల పాటు ఈ పరీక్షలు జరుగుతాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ స్జబెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఘాష్ట్రంలోని నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. దాదాపు 4 లక్షల మంది ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులయ్యారు. వాళ్లంతా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రశ్నపత్రాలు మొదలుకొని ఫలితాల వరకూ సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా సాఫ్ట్‌వేర్ రూపకల్పనపై మరింతగా దృష్టి పెట్టారు. పాస్‌వర్డ్స్, ఆన్‌లైన్ వ్యవస్థ భద్రతాంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు. సాంకేతిక విభాగంలో ప్రైవేటు సంస్థల పాత్ర ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు విద్యాశాఖ సిబ్బందిని ఆదేశించారు. కీలకపాత్ర పోషించే అధికారులు ప్రతి అంశాన్నీ పరిశీలించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి.

# దమ్ముంటే రాండి మల్కాజిగిరిలో తేల్చుకుందా

(మొదటి తరువాయి)



మోయాలి. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారులను బెదిరించాలి. అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. ఇప్పటివరకు ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలి. త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కుతారు. ఆయనే సీఎం అని ఎన్ని సార్లు చెబుతారు. ఆయనకు తానే సీఎం అన్న నమ్మకం లేదా? మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. పాలనలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం సిల్లీ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. మాకుకు సెన్స్ లేదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారని.. మరి సెన్స్ ఉండి నీళ్లు వృధా పోతుంటే కాంగ్రెస్ వాళ్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రేపు మేడిగడ్డ,అన్నారం పర్యటనకు వెళ్తున్నాం. మేడిగడ్డ దగ్గర కుంగిన పిల్లర్లు, అన్నారం బ్యారేజ్ లను పరిశీలిస్తాం. అన్నారం బ్యారేజ్ దగ్గర మీడియా సమావేశం నిర్వహిస్తాం. కడియం శ్రీహరి, హరీష్ రావు ఇద్దరు రెండు బ్యారేజ్ లపై మాట్లాడుతారు. ప్రాజెక్టు కుంగడం.. ఇదేం కొత్తది కాదు. ఈ విషయంలో రాజకీయాలు చేయడం తగదు అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేటీఆర్ హితవు పలికారు. డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టు కుంగిన దగ్గర సాయిల్ టెస్ట్ చేశారా?. కనీసం కింద దిగకుండా పై పైన చూసి పోవటం కాదు. దీన్ని ప్రామాణికంగా చేసుకొని మాట్లాడటం సరికాదు. మార్చి 1 తర్వాత నీళ్ళు ఇచ్చే పరిస్తితి లేదు. సెన్స్ మాకు లేదు అంటున్నారు.. ఉండి మీరు నీళ్లు వృధాగా పోతుంటే మీరేం చేస్తున్నారు?. అందర్నీ తికమక పెడుతున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో పోటీ చేద్దాం. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా. సీఎం పదవికి రాజీనామా చేసి రేవంత్ పోటీ చేయాలి. మల్కాజ్‌గిరిలో తేల్చుకుందాం.. ఇద్దరిలో ఎవరు గెలుస్తారో చూద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

## జానపద గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ మృతి

(మొదటి తరువాయి)

మరణించారు. సికింద్రాబాద్ పద్మారావు నగరంలోని తన నివాసంలో మృతి చెందారని ఆయన కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో సినీ పరిశ్రమ ప్రముఖులు,జానపద కళాకారులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. దాదాపు 100కి పైగా సాంగ్స్, ఎన్నో ఫోక్ సాంగ్స్ పాడారు.గజ్జకట్టి పలు స్టేజీల మీద తనదైన ఆటపాటలతో అలరించారు. 2012లో గబ్బర్ సింగ్ సినిమాలో 'గన్నులాంటి కన్నులున్న జున్నులాంటి పిల్ల..' అనే సాంగ్ తో ఎంతో ఫేమస్ అయ్యారు. ఈ పాటకి ఫిలింఫేర్ బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ మేల్ అవార్డు కూడా ఆయన అందుకున్నారు. కింగ్ మూవీలో ఎంత పని చేస్తివిరో..సాంగ్ పాడి యూత్ ని ఆకట్టుకున్నారు.

## 300 యూనిట్ల ఉచిత విద్యుత్

**–అన్నదాతలకు ఎరువుల రాయితీ**
**–ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీ**
**–కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**

న్యూఢిల్లీ,–అమరావతి

సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆయా వర్గాలకు తాయిలాలు ప్రకటించింది. కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే సోలార్ పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే అన్నదాతలకు కూడా శు భవార్త తెలిపింది. ఎరువుల రాయితీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల రాయితీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీకి ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎరువుల రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఆయా కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం కింద నివాస పైకప్పు సౌర సంస్థాపనలకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా గృహాలు తమ విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని, అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. 3 %ఖఔ% వ్యవస్థ ఒక గృహానికి సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదని ఆయన పేర్కొన్నారు.

## మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

(మొదటి తరువాయి)

**ఎండోమెంట్, రెవెన్యూ, జాతర ట్రస్ట్ బోర్డు సభ్యులు, పోలీసు సమక్షంలో హుండీలు తెరుచుకున్నాయి. 518 హుండీలను 10 రోజుల పాటు అధికారులు లెక్కించనున్నారు.**

## నేటినుంచి ఏపిలో ఇంటర్ పరీక్షలు

**–అమల్లో నిముషం నిబంధన**
**–సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు**

అమరావతి,తరంగాలు

ఏపీలో మార్చి 1న శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. నిముషం నిబంధనతో పాటు, సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కాపీచేస్తూ దొరికితే పూర్తిగా డిబార్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. మార్చి 1 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా.. మార్చి 2న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభంకానున్నాయి. మార్చి 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మార్చి 2 నుంచి 20 వరకు సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,559 కేంద్రాలను (ఎనిబిసి ఇలీజీప అనిబిసబ) ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు 10 లక్షలకుపైగా అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం 4.73 లక్షల మంది, ఇంటర్ రెండో సంవత్సరం 5.29 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను బోర్డు విడుదల చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులు సంబంధిత కాలేజీ యాజమాన్యాల ద్వారా పొందవచ్చు. వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఇంటర్ బోర్డు పలు సూచనలు చేసింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వీటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని గదుల్లో అధికారులు సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల హాజరును ఆన్‌లైన్ ద్వారా తీసుకో నున్నారు. అలాగే పరీక్ష పేపర్లకు క్యూఆర్ కోడ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. పేపర్‌ను ఎక్కడ ఫొటో తీసినా, స్కాన్ చేసినా వెంటనే వివరాలు తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌తో పాటు తమ కాలేజీ ఐడీ కార్డును కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి. పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

# లీఫ్ అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-1990-91-ఎస్ ఎస్ సి బ్యాచ్**
**-దేశ విదేశాలనుండి స్నేహితుల రాక**




తరంగాలు/కేసముద్రం/
సాధారణంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రతి సంవత్సరానికో రెండు సంవత్సరాలకో చేసుకోవడం సహజం, కానీ కేసముద్రం స్టేషన్ హై స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులు 1990-91, పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఒక ప్రత్యేకత ఉంది, అదే ఫిబ్రవరి 29... సాధారణంగా ఫిబ్రవరి నెలలో తేదీలు 28 రోజులు మాత్రమే ఉంటాయి.. ఫిబ్రవరి 29 తేదీలు మాత్రం నాలుగు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఆరోజు వస్తుంది ఆరోజు ఒక ప్రత్యేకమైన రోజుగా లీఫ్ ఇయర్ గా ఒక ప్రత్యేకత చాటుకుంది, అదే తరహాలో ఒక ప్రత్యేకమైన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కేసముద్రం స్టేషన్ లోని జెడ్పీ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన 1990-91 సం: పూర్వవిద్యార్థులు ప్రతి ఫిబ్రవరి 29 న సమ్మేళనం చేసుకొనటం..దాని కొరకు ఎదురు చూస్తూ..దేశ విదేశాలలో స్థిరపడిన స్నేహితులు ఇక్కడకు వచ్చి చిన్ననాటి స్నేహితులతో అనుభూతులను పంచుకొనటం..అంతా ఎంతో అద్భుత ఘట్టంగా ఆ బ్యాచ్ స్నేహితులకు ఆనవాయితీగా మారిన ఈ ప్రక్రియ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది. ఫిబ్రవరి 29 వస్తుందంటే చాలు ఆ బ్యాచ్ మొత్తానికి అదొక పండుగ. తమ స్నేహితుల లో ఏ ఒక్కరికైన. ఏదైనా ఆపద వచ్చిందంటే ఒకేసారి మిత్రులంతా స్పందించి అతనికి చేయూతనిస్తున్నరు.ఆనందానికైన ఆపదకైన అందరూ ఒక్కటిగా మారి స్పందిస్తున్న తీరు అమోఘం. తమ స్నేహితుల లో నిరుపేద ఇంట్లో ఆడపిల్ల పెళ్లి కి కానీ, పేద స్నేహితుడి అనారోగ్య విషయం లో కానీ, మరి ఏ ఆపదకు కానీ 1990-91 ఎస్ ఎస్ సి బ్యాచ్, వాట్స్ అప్ గ్రూప్ లో ఒక మెసేజ్ చేస్తే చాలు, ప్రతి ఒక మిత్రునికి సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు.

# గొర్రెలైనా ఇయ్యండి లేదా డబ్బులైన ఇయ్యండి

**-గొర్రెల మేకల కాపరిదారుల సంఘం ప్లే కార్డ్స్ తో నిరసన**



తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోనీ బాలవికాస వాటర్ ప్లాంట్ సెంటర్లో గొర్రెల మేకల కాపరిదారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెలైన ఇవ్వాలని లేదా డబ్బులైన ఇవ్వాలని అదేవిధంగా గొర్రెలు మేకలు మేపుకోవడానికి గ్రామంలో 10 ఎకరాల భూమి కేటాయించాలని వీటితోపాటు చెరువు కట్ట తుమ్మలు చెరువు శిఖం తుమ్మలు ఎస్సారెస్పీ కాలువలకు ఉండబడిన చెట్లను మేపుకునే విధంగారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ ప్లే కార్డ్స్ ప్రదర్శించడం జరిగింది. ఈకార్యక్రమం లో పాల్గొన్నవారు కంచ వెంకన్న మెండే వెంకన్న రాజబోయిన యాదగిరి కంచ వీరయ్య రాజబోయిన యాక స్వామి వీరబోయిన రవి రాజబోయిన నరేష్ రాజబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ






పినపాక/తరంగాలు
పినపాక ప్రాథమిక కేంద్రం వైద్య అధికారి లక్కీ దుర్గా భవాని, జానంపేట ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి శృతి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి, అంగన్వాడీ టీచర్స్ కి మర్చి 3 న జరగబోయే పల్స్ పోలియో పై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ నేషనల్ ఇమినైజేషన్ డే గా మర్చి 3న ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 0-5 ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఈ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. అదే విధంగా డాక్టర్ లక్కీ దుర్గా భవాని మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన ఆదేశాలా ప్రకారం మన దేశంలో పోలియో కేసులు రాకపోయినా మన చుట్టుపక్కల దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో పోలియో కేసులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా మనదేశంలో పల్స్ పోలియో చుక్కలు వేసి పోలియో రహిత నిర్మిద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శృతి మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం లో వలస కూలీల పిల్లలందరికీ ఈ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని , మర్చి 3 ప్రధాన సెంటర్ లలో వేయడం జరుగుతుందన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసుకుని వారిని గుర్తించి 100% ఈ పల్స్ పోలియే చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ,ఎంపీడీఓ రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్స్ దుర్గా భవాని, శృతి, ఆసుపత్రి సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90% రాయితీ

**-మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్**



తరంగాలు తొర్రూర్:
మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను బకాయిదారులు అస్తి పన్ను బకాయిపై విధించే వడ్డీ పై 90 శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లింపునకు మరో నెల రోజులు గడువు ఉన్నందున ఈ నేపథ్యంలో ప్రజలకు వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను చెల్లించిన వారికి మాత్రమే ఈ వడ్డీ రాయితీ అమలవుతుందని అన్నారు. పాత బకాయిలపై కేవలం 10 శాతం వడ్డీ ఒకేసారి చెల్లించేలా వన్ టైం స్కీం తీసుకొచ్చినట్లు తెలిపారు. 2023 మార్చినాటికి ఆస్తి పన్ను. వడ్డీ. జరిమానాలు చెల్లించిన వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని వారు చెల్లించిన 90% వడ్డీ మొత్తాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులో రాయితీ కల్పించనున్నట్లు తెలిపారు .

# ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**-ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మిత్రుల బృందం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పూనుకోలు నీరజ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం వల్ల ప్రెస్ క్లబ్ కు వచ్చే బాధితులకు, ఐఎంఎ హాలుకు వచ్చే అతిధులకు, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల మామిళ్ళ గూడెం స్కూల్ లో పబ్లిక్ పరీక్షలు రాసే అభ్యర్థుల కు సులువుగా అడ్రస్ తెలిసేందుకు సూచిక బోర్డులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయని మేయర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీనికి మేయర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఖమ్మం నగర మేయర్ హామీ ఇచ్చారు.



# పినపాక మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**-కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలలో 4 పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరుస్తుంది**
**-అనంతరం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న పాయం**
**-నూతన వధూవరులకు, నూతన వస్త్రాలతో ఆశీర్వచనాల**






పినపాక/తరంగాలు
పినపాక మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం విస్తృత పర్యటన చేశారు. వచ్చిన రెండు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలలో 4 పథకాలు అమలు చేసిందని తెలిపారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందుకున్నారు. 100 రోజులలో మిగతా హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని తన అభిమానాన్ని చాటుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో గురువారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జానంపేట గ్రామంలో కుమ్మరి ముసలయ్య, సమ్మక్క దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు, నవ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన తాటి కృష్ణ, కౌసల్యలో దంపతుల కుమారుడు వంశీ, వెంకటరమణ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఇరువురి వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చినరాజుపేట గ్రామంలో ఊసం నరసింహస్వామి, సరిత దంపతుల కుమార్తె సహన ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన తనను సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper

# బీఆర్ఎస్ కు వరుస షాక్ లు

**-తాజాగా 59వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి**

**-మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన లలితా రాణి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూ వస్తున్నాయి. తాజాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి మంత్రి పొంగులేటి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దానవాయిగూడెం పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మరో వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరాయి. వీరికి మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

**-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు**

**-మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి**



తరంగాలు/ఖమ్మం తిరుమల పాలెం : రూ 5 కోట్లతో గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇచ్చిన హామీమేరకు రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామని, మహిళలకు రూ. 2,500 అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాంలో వందల సంఖ్యల్లోనే రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారని, తాము అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఖమ్మం గ్రామీణ మండలం వెంకటగిరిలో రూ. 2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం, తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో రూ. 5 కోట్లతో గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి పొంగులేటి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా అమలుచేసి తీరతామన్నారు. ధరణిలో వచ్చిన 2.45 లక్షల దరఖాస్తులను పరిష్కరిస్తామని చెప్పారు. సమావేశంలో కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు.

# మిత్రునికి చేయూతనిచ్చిన స్నేహితులు

**- 25 వేల రూపాయల ఆర్థిక సహాయం**



తరంగాలు /కామారెడ్డి : ఇంటర్ మిత్రునికి చేతనిచ్చిన తోటి స్నేహితులు కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కృష్ణాజివా డి గ్రామానికి చెందిన జంగం శివకృష్ణ కు చెందిన ఇల్లు ఇటీవలే షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది దీంతో వారి కుటుంబ సభ్యులకు చెందిన విలువైన వస్తువులు, దుస్తులు పూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయులు కావడం ఈ ఇట్టి విషయం తెలుసుకున్న ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన మిత్రులందరూ కలిసి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేయడం జరిగిందని చెప్పారు .ఆపదలో ఉన్న వారికి మానవత్వంతో చేయూతనివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని,మిత్రునికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాద ళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, మున్నూరు కాపు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ( పులి) సుధాకర్ ,జానకి రాము తదితరులు పాల్గొనడం జరిగింది

# సమ్మక్క సారలమ్మ సాక్షిగా ఏజెన్సీలో మాకు హక్కులు కల్పించాల్సిందే

**- ఏజెన్సీ నేతకాని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని.**

**- కుల గణన లు, వర్గీకరణలు కాదు మీరు చేయాల్సింది**

**- పేద వర్గాల ప్రజలకు మంచి చేయండి**



పినపాక/తరంగాలు

సమ్మక్క సారలమ్మల సాక్షిగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న మా కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాల్సిందేనని ఏజెన్సీ నేతకాని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అన్నారు. తర తరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రం లో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు జాడి ముత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని పాల్గొని మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు మేము వ్యతిరేకం కాదనీ, అప్పటి పరిస్థితుల దృష్ట్యా, అనివార్య కారణాల వలన ఏజెన్సీలో చట్టాలు తెచ్చారని, కాని ఇదే ప్రాంతంలో నివసిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద వర్గాల ప్రజల గురించి ఆలోచించకుండా చట్టాలు తెచ్చి పెట్టి పేద వర్గాల ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేశారని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎస్ సి వర్గీకరణ పేరుతో దళితుల జీవితాలతో చెలగాట మాడుతున్న కేంద్ర ప్రభుత్వం, కుల గణన పేరుతో చిన్న కులాల పేద వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లేల ప్రయత్నిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నించారు. అసలు మీరు చేయాల్సింది వర్గీకరణలు, కుల గణనలు కాదనీ ధనవంతులు, పేదవాల్లు, మధ్య తరగతుల వాళ్ళు, ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు , వ్యాపారస్తులు, భూమి ఉన్న వారు, భూమి లేనివాల్లను, కాంట్రాక్టర్లను ఇలా ప్రజా గణన చేసి , ధనవంతుల వర్గం, పేదవర్గం, మధ్య తరగతి వర్గం, ఉద్యోగస్తుల వర్గం, రాజకీయ వర్గం, వ్యాపారస్తులు వర్గం, భూమి ఉన్నోల్ల వర్గం, భూమి లేనోల్ల వర్గం, కాంట్రాక్టర్ ల వర్గం లను గణన చేసి , వర్గీకరణ చేసి అప్పుడు చేయండి చట్టాలు అని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న కుల వర్గీకరణలు, కుల గణనలు జనాభా ప్రకారం ఏ కులానికి ఎంత వాట ఇవ్వాలో అని చేయటం కాదనీ, పేద కుటుంబాలను ఎలా ఆదుకోవాలో, పేద వాళ్ళను ఎలా అభివృద్ధి లోకి తీసుకు రావాలో ఆలోచన చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏ ఒక్క పేద ప్రజలకు అన్యాయం జరిగిన సహించేది లేదని , ఊరుకునేది లేదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు జనగాం దుర్గారావు, దుర్గం సమ్మయ్య, జాడి వెంకన్న, దుర్గం రాంబాబు, జాడి ముత్తయ్య, గుమాసు రవి, చప్పిడి సమ్మయ్య, రాంటెంకి శ్రీధర్, జాడి సాంబం, చేన్నూరి వెంకన్న గందెర్ల నిత్యానంద, జాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అంగుళం కబ్జా చేసిన ఊపేక్షించేది లేదు

**-ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం అధికారులు పని చెయ్యాలి**

**-గత ప్రభుత్వం లో మాదిరి తప్పుడు కేసులు పెట్టవద్దు**

**-ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఏ పనులు జరగకూడదు**

**-నియోజక వర్గ స్థాయిఅధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి పొందలేడు శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్, మువ్వ విజయబాబు పాల్గొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు లోని నారాయణ పురం గ్రామంలో గురువారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద నియోజక వర్గ స్థాయి అధికారులతో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , మువ్వ విజయబాబు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ నియోజక వర్గం లో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగినా స్థానిక ఎమ్మెల్యే దృష్టి లో ఉంచాలి అని ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఏ పనులు జరగకూడదు అని గత ప్రభుత్వం లో మాదిరి తప్పుడు కేసులు పెడితే ఉపేక్షించేది లేదని, నియోజక వర్గంలో ప్రధాన సమస్య త్రాగు నీటి సమస్య ను వెంటనే పరిష్కరించాలి అని మిషన్ భగీరథ నీటి సరఫరా విషయంలో అధికారుల నిర్లక్ష్యం పై అసహనం వ్యక్తం చేశారు.ఎవరైనా ప్రభుత్వ భూమి అంగుళం కబ్జా చేసిన ఊపేక్షించేది లేదు అని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే రైతుల పట్ల రెవెన్యూ అధికారులు ఓపిక గా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలి అని సింగరేణి డి ఎమ్ ఎఫ్ టి నిధులతో సత్తుపల్లి నియోజక వర్గ అభివృద్ధి కి అధికారులు కృషి చెయ్యాలనీ ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులను ఊపేక్షించేదు.ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం అధికారులు పని చెయ్యాలి.లేదని గత ప్రభుత్వం నాయకులకు వత్తాసు గా పని చెయ్యాలి అనుకుంటే మాత్రం నిర్మొహమాటంగా వేరే చోటుకు వెళ్లిపోవచ్చు అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కు తెలియకుండా ఏ పని చెయ్యడానికి వీలు లేదు. వచ్చే నెల 04 వ తేదీన సత్తుపల్లి లో జిల్లా కలెక్టర్,జిల్లా ఫారెస్ట్, రెవెన్యూ అధికారులతో పోడు భూముల వివాదాల సమస్య పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని సమావేశంలో అధికారులకు, ప్రజలకు తెలియజేశారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన

**-మంత్రి దనసరి సీతక్క**



తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ హాల్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క శంకుస్థాపన చేశారు. గురువారం ములుగు జిల్లా కేంద్రములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క కు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కమ్యూనిటీ సభ్యులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.

# మడికొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి

తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం మడికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు, రౌడీ షీటర్ల కు సంబందించిన వివరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు, నేరాలు,శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబందిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు.



# మృతుల కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ

తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి: వేంకటా పూర్ మండలం బూర్గుపేట గ్రామానికి చెందిన బినవేని శ్రీలత, ఆనందపూర్ గ్రామానికి చెందిన గుమ్మడి లక్ష్మీ, ఆకులవారి పల్లి గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ లు మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మాజీ కేంద్ర మంత్రి పొరిక బలరాం నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు ,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





ఎడిటర్: రచ్చం నాగరాజు జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మెడికల్ కళాశాల శాశ్వత భవన నిర్మాణ వివరణ

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని కలిసి ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే మెడికల్ కాలేజీలో మొదటి విధ్య సంవత్సరము ఆరంభించబడి నందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని అధే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాలు స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కాలేజీ భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు ప్రస్తుతము చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్ ని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ మరియు భోధన సిబ్బంది వసతి గృహాలు మరియు మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్నిటినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థలవైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని రాష్ట్రములోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని వారిని ఆదేశించడం జరిగింది. మెడికల్ కళాశాల శాశ్వత భవన నిర్మాణ వివరణ



## మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న

### -ఏటూరు నాగారం జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా



**తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:**ఏటూరు నాగారం మండలంలోని ఎటునాగారం సీనియర్ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా ఇటీవల జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మేడారం జాతర విశిష్టతను తమ ఛానల్ ద్వారా చూపించడం జరిగింది. వారం రోజులపాటు జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను ఎప్పటికప్పుడు జాతరను ప్రజలకు తమ ఛానల్ ద్వారా చూపించినందుకు ములుగు జిల్లాలోని ఒక భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదగా ఉత్తమ జర్నలిస్టు అవార్డు ను ఏటూర్ నాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ పాషా అందుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా, జిల్లా ఎస్పీ, ఏ ఎస్ పి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి




**తరంగాలు /సంగెం**
సంగెం మండల కేంద్రంలో శాంతి మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వివోఏలకు,సీసీలకు లఖ్ పతి దీదీ శిక్షణ కార్యక్రమము ఏపియం డి.కిషన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఫామ్ ఏపియం సుధాకర్ తెలిపారు. మహిళలు జీవనోపాధి కల్పించాలని ఉద్దేశంతో గేదెల పెంపకం, డైరీ, చేపలు, కూరగాయల సాగు, సోలార్, టైలర్, ఎంబ్రాయిడరీ, పండ్ల అమ్మకము, కిరాణా షాపులు, జనరల్ స్టోర్స్, వస్త్ర దుకాణాలు, మహిళలను ప్రభుత్వం లక్షాధికారులను చేయడం భాగంగా ప్రతి సంవత్సరము లక్ష రూపాయలు ఆదాయం వచ్చే పనుల వైపు జీవనోపాదులు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్న లక్ష్యంతో మహిళా సంఘాల పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంగెం బ్రాంచ్ మేనేజర్ అనిల్ సిసిలు బి సురేశ్ ,జి కుమార స్వామి, జి ఏలియా, ఎస్ రాజయ్య వి.స్వరూప రాణి,టి, కృష్ణమూర్తి, సుజాత, కృష్ణ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడి ఉండే

## ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**-సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు...**
**-రేవంత్ రెడ్డి పాలనలో సస్యశ్యామలం కాబోతున్న తెలంగాణ రాష్ట్రం..**
**- మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ.**



**తరంగాలు/వర్ధన్నపేట:**
ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు.గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అమలు తో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చెసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ, మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని కళ్ళబోల్లి మాటలు చెప్పి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కే ఘత ప్రభుత్వం లాంటిది కాదని ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ప్రజలని అన్నివిధాల ఆదుకునే ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి రెడ్డి పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లలో మొత్తానికి మొత్తం సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని ఆ గెలుపే విపక్షాలకు చెంప పెట్టు లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అప్సర్,బండౌతపురం మాజీ సర్పంచ్ మరుపట్ల సాయికుమార్,పట్టణ కౌన్సిలర్ సమ్మెట సుధీర్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మైధం బుచ్చిమల్లు, కట్ట వెంకటయ్య, కుమార్, ప్రశాంత్, బండారి మల్లయ్య ,తాటికాయల కుమార్, బత్తిని రాజు, మల్లెపాక ఇద్దయ్య ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

**తరంగాలు /సంగెం**
మండలం తీగరాజుపల్లి గ్రామంలోని నోటర్ డెమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ ( సెల్ఫ్ గవర్నమెంట్ డే )వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులే వారి క్రింద తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రిన్సిపల్,కరస్పాండెంట్లుగా వర్షిత,పల్లవి జిల్లా విద్యాశాఖ అధికారిగా ఐశ్వర్యా రాజ్ మండల విద్యాశాఖ అధికారిగా సాయి కిరణ్ పాల్గొన్నారు.విద్యార్థులకు పాఠాలు బోధించడంలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ నితీష బహుమతులు అందించారు.కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ జ్యోతిక అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### -ఎమ్మెల్యే లు కేఆర్ నాగరాజు యశస్విని రెడ్డి





**తరంగాలు/హైదరాబాద్ :**
హైదరాబాద్ జిల్లా లోని జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సాంకేతిక విజ్ఞానాల శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కుమార్తె త్రిష - మణికంఠ ల వివాహ మహోత్సవానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, చంద్రమౌళి, రుద్వేగ్ రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.

## హరికృష్ణ గౌడ్ భౌతిక దేహానికి రమేష్ గౌడ్ నివాళి



**తరంగాలు/నర్సంపేట:**
నర్సంపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన తండ హరికృష్ణ గౌడ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హరికృష్ణ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల సాంబయ్య గౌడ్, కక్కెర్ల యాదగిరి గౌడ్, రాజు పేట అధ్యక్షులు, కార్యదర్శులు గొల్లపెల్లి సురేష్ గౌడ్, తడుక శ్రీనివాస్ గౌడ్,జగిత్యాల ఈఓ పిఆర్డి తండ జగదీశ్ గౌడ్,అనంతుల రమేష్ గౌడ్, మదూరి యాదగిగౌడ్, తండ శ్రీధర్ గౌడ్, సారంగపాణి గౌడ్, లింగాల అనిల్, వడ్లకొండ సతీష్ గౌడ్, వడ్లకొండ సంతోష్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలపై వెళ్లిన వారికి ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతం ఘన సన్మానం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలో ఉత్తమ సేవలందించి, బదిలీపై వెళ్లిన అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఘనంగా సన్మానించారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బదిలీపై వెళ్లిన జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిసిఓ విజయకుమారి, డిడబ్ల్యూఓ సుమ వీడ్కోలు సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు జిల్లాలో సమర్థవంతంగా పనిచేశారని, ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి పేదవానికి అందేలా కృషిచేసారని అన్నారు. తమ తమ శాఖల విధులే కాకుండా, జిల్లాలో ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, పథకాల అమలులో కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతానికి ఉత్తమ సేవలు అందించారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి...

**– ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు మూడు నెలల వేతనాల తో పాటు 7 నెలల పి.ఆర్.సీ. ఏరియర్స్ వెంటనే రిలీజ్ చేయాలని ఎన్.హెచ్.ఎమ్.ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఎన్.హెచ్.ఎం. లో డాక్టర్స్ ఎలా రెగ్యులర్ చేశారో అదే రీతిలో ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని ,అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , ఈ.ఎస్.ఐ , హెల్త్ కార్డ్స్, మహిళ ఉద్యోగులకు మేటర్నిటీ లీవ్స్ 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నూతన వధువువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు



**ఖానాపురం / తరంగాలు** మండలం ధర్మారావుపేటలోని ఎంపీటీసీ బల్గూరి సరస్వతి విజయకర్ కుమారుని రాకేష్ రావు ఆశ వివాహ మహోత్సవానికి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి , ఖానాపూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు బిక్కిలింగమ్మ మురళి, మూడు ఫుల్సింగ్, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ ,ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు, ఖానాపురం మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ఖానాపూర్ మండల అధ్యక్షులు ఎలగందుల రాజు, బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే లాల్ సాహెబ్, మండల మాజీ యూత్ అధ్యక్షులు వీరమనేని సాగర్ రావు,ధర్మరావుపేట ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలు సీనియర్ నాయకులు మీసం రవీందర్ దేవినేని వేణు కృష్ణ మారగాని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూరంపల్లి రామారావు పై గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావుపై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేశాడు. వికలాంగుడైన సూరంపల్లి రామారావుపై దాడి చేసిన వారిని తీవ్రంగా శిక్షించాలని వి హెచ్ పి ఎస్ సంఘాలు తీవ్రంగా ఆగ్రహించారు.రామారావు రాజకీయం చేయడం జీర్ణించుకోలేని మూరు?లు హత్యా ప్రయత్నం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తి రాజకీయం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని, వికలాంగుడైన రామారావు పై దాడి ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు మానవతత్వంతో ఖండించాలని, నిందితులను తక్షణం పట్టుకుని శిక్ష పడే విధంగా పోలీస్ యంత్రాంగం ముందుకు రావాలని,రామారావు కుటుంబానికి ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం రక్షణ కల్పించాలని ఖమ్మం జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**–కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేస్తున్నాం...**
**–ప్రజా ప్రభుత్వాన్ని ఎంత మంది ఎన్ని కుట్రలు చేసిన ఏమి చెయ్యలేరు...**
**–ములుగు మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క...**

**తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:** ములుగు మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పని చేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గడిచిన 10 యేండ్ల కెసిఆర్ పాలనలో అప్పులు చేసి లక్ష కోట్ల తో కాళేశ్వరం కట్టి బి ఆర్ ఎస్ నాయకుల జేబులు నింపుకున్న పరిస్థితి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు కుల బలుకొని కాంగ్రెస్ పార్టీని బాధనం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు కాక ముందే 4 గ్యారంటీ లు అమలు చేసింది అని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# బంజారుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

**–సంత్ సెవాలాల్ 285వ జయంతి వేడుకలు**
**– ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క**






**తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రములో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి 285 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారుల ఆరాధ్య దైవం అని, సేవాలాల్ తన పాటలు, రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం వారి నుంచి కాపాడిన ఘనుడు. అందుకే నేడు బంజారా జాతి ఆయన జయంతిని జరుపుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్, కమిటీ సభ్యులు, డిఎస్పీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఆవరణలో రావి వేప మొక్కలు నాటిన దంపతులు

**తరంగాలు / నెక్కొండ:** నెక్కొండ మండలంలోని పత్తిపాక గ్రామపంచాయతీ పరిధిలోని లావుడియా తండాలో నూతనముగా నిర్మించబడ్డ బొడ్రాయి ఆవరణలో సర్పంచు సరితా. తిరుమల్ పెళ్లి రోజు సందర్భంగా వేప మరియు రావి మొక్కలను వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య సమకూర్చగా వేప మరియు రావి మొక్కలను లావుడియా సరిత మరియు తిరుమల్ నాయక్ వివాహ మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటడం జరిగినది. తిరుమల నాయక్ అడ్వకేట్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లుఅని నేటి తరంలో ప్రకృతి కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆ రకంగా ప్రజలు సహకరించాలని మన మండలంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మొక్కలను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడడం కోసం నిత్యం కృషి చేస్తున్నాడ ని ముందు తరాలకు ఎంతో ఆదర్శప్రాయుడని గురువారం రోజున వచ్చి మొక్కలు నాటడం మాకు ఎంతో సంతోషదాయ కమని ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకానికి కృషి చేయాలని సమ్మయ్య అభినందించారు.



## తిట్టడానికే సభ పెట్టారు

**– చంద్రబాబు, పవన్ వ్యాఖ్యలపై పేర్ని నాని కౌంటర్**




**తరంగాలు –అమరావతి** సిద్ధం అంటూ వైసీపీ కదన రంగంలోకి దిగితే.. జెండా చేత పట్టి సంసిద్ధం అంటూ తాడేపల్లిగూడెం వేదికగా టీడీపీ, జనసేన గర్జించింది. అధికార పార్టీ టార్గెట్‌గా చంద్రబాబు, పవన్ నిప్పులు చెరిగారు. అయితే జెండా సభ వేదికగాపవన్ చేసిన వ్యాఖ్యలకు అధికార పార్టీ నేతలు అంతకు మించి అనేలా కౌంటర్లు ఇస్తున్నారు. పవన్ పలికిన ప్రతి పదానికీ తమదైన స్టైల్‌లో రిప్లై ఇచ్చారు మాజీ మంత్రి పేర్నినాని. పవన్ డైలాగులకు పేర్ని నాని కౌంటర్ ఇస్తూ.. యుద్ధం ఎలా ఉంటుందో చూపిస్తామని పవన్ అన్నారని.. 2014, 2019లో ఏం చేశారంటూ ప్రశ్నించారు. తాడేపల్లి సభను పవన్, చంద్రబాబు వైఎస్ జగన్ ను తిట్టడానికే పెట్టారంటూ పేర్ని నాని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే బదులు.. జగన్ ను దూషించడానికే సభను పెట్టారంటూ వివరించారు. 24 సీట్లకే పవన్ సరిపెట్టుకోవడంపైనా పేర్ని కౌంటర్ ఇచ్చారు. వామనుడిలా వైసీపీని తొక్కేస్తానని పవన్ అంటే.. దానం చేసిన వాళ్లెవరూ, తొక్కేదెవరినీ అంటూ పేర్కొన్నారు. తనతో స్నేహమైనా, వైరమైనా చచ్చేదాకా అని పవన్ అంటే.. మరి ఈ పిల్లి మొగ్గలు ఏంటి అంటూ పేర్ని నాని కౌంటరిచ్చారు. జగన్ ఫ్యామిలీలో జరిగిన కొన్ని ఘటనలపై పవన్ విమర్శలు చేస్తే.. మీ సంగతి ఏంటో చూసుకోండంటూ పేర్ని నుంచి రివర్స్ కౌంటర్ ఇచ్చారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

# కనుమరుగవుతున్న కులవృత్తులు

- ఎక్కడ చూసినా రెడీమేడ్స్
- విజ్ఞాన పోకడల్లో కొట్టుమిట్టాడుతున్న జనాల
- కూటి కోసం కోటీ విద్యలు..
- వడ్రంగుల పరిస్థితి మరీ దయనీయం..
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి



తరంగాలు/డెస్క్ : అంతా గందరగోళంతో నడుస్తున్న నేటి విజ్ఞాన సమాజంలో కొట్టు మిట్టాడుతున్న జనాలు కొన్ని సాంప్రదాయాలను పక్కన పెట్టేస్తున్నారు. అందులో ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన కులవృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. తాతల నుంచి వస్తున్న కులవృత్తులను మానుకోలేక, ఎటువెళ్లలేక కొందరి జీవనం అగమ్యగోచారంగా మారుతుంది. కులవృత్తికి సాటిరాదు ఒకప్పటి నానుడి... కులవృత్తిని నమ్ముకుంటే పట్టేడు అన్నం కూడా దొరకదన్న నగ్నసత్యం జీర్ణించుకోలేక భార్యా పిల్లలతో వలస పోలేక పల్లెల్లో బతకలేక కుమ్మరి, కమ్మరి, మేదరి, రజక, చాకలి, పద్మ శాలి, ఎరుకలి, తదితర వృత్తులకు చెందిన వారు నేడు కటిక పేదరికాన్ని చవి చూస్తున్నారు.

- కూటి కోసం కోటీ విద్యలు..

ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే కులవృత్తులు కాస్తా విజ్జన పోకడల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. పెద్దలు చెబుతున్న మాట కూటి కోసం కోటీ విద్యలు అన్నట్టుకడుపు నింపుకోవడానికి నేటి కాలంలో పుష్కలమైన మార్గాలు ఉన్నాయి. అయితే కుల వృత్తికి చెందిన కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసి కష్టపడినా పిడికెడు అన్నం దొరకడం లేదు. అన్ని ప్రాంతాలలో ఈ కులవృత్తులు ఇప్పటికి వంశ పారంపరంగా వృత్తులలో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల అవసరాల దృష్ట్యా వృత్తిని వదులుకోలేక ఈ వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

- వడ్రంగుల పరిస్థితి మరీ దయనీయం..

నాగలి, గొర్రు తయారు చేసే వడ్రంగుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. బండి చక్రాలు ఎన్ని చేసిన తమ బతుకు చక్రాలు ముందుకు నడవక జీవితాన్ని దారిద్రముతో గడుపుతున్నామని వండ్రంగులు అంటున్నారు. వీరిలో కొంతమంది మాత్రమే వ్యవసాయానికి పనికి వచ్చే పరికరాలు తయారు చేస్తున్నారు. రైతులిచ్చే ధాన్యం, డబ్బులు పుచ్చుకొని జీవనం సాగిస్తున్నారు. వీరు ఏ కొన్ని రోజులు వండ్రంగి పనులు చేసుకుంటూ మరికొన్ని రోజులు కూలీలుగా వెళ్లి జీవనం సాగిస్తున్నారు. మరికొంత మంది భవన నిర్మాణ, కర్ర పనికి వెళుతున్నారు. అలాగే కుమ్మరులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్ని కుండలు చేసినప్పటికీ శ్రమకి తగ్గకూలీ లభించడం లేదు. అలాగే మేదరులు ఎన్ని గంపలు వేసినా గిట్టుబాటు ధర లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కులవృత్తులు కనుమరుగయ్యేనా...

మండలంలోని ఆయా గ్రామాలలో చాలమంది ఈ కులవృత్తులు చేసుకొని జీవనం గడుపుతున్నారు. అలాగే రజక, నాయిబ్రాహ్మణులతో పాటు పలు కులవృత్తులు కనుమరుగయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రస్తుతం ఎంతో విజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ పూర్వ కాలం నుంచి వస్తున్న కులవృత్తుల ఇలా కనుమరుగవుతుండటం చాలా బాధకరమని పెద్దలు, వృద్దులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో కులవృత్తులకు మళ్ళీ ప్రజల్లో ఆధరణ లభించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయ పడుతున్నారు. అలాగే ప్రభుత్వం నుండి కులవృత్తిదారులకు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాలని కోరుతున్నారు.

# 2లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం

-బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెలవకుండా చేస్తాం
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

తరంగాలు-భద్రాద్రి కొత్తగూడెం,

మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించు కుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేతపత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచామని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళు _న్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆత్మహత్య ప్రేరేపణ ప్రాతిపాదికన వ్యక్తిని దోషిగా నిర్ధారించలేము

- భార్యాభర్తల కేసులో సుప్రీం కీలక తీర్పు

తరంగాలు-ఢిల్లీ:


ఒక వ్యక్తి ఆత్మహత్యకు గల కారణాల్లో వేధింపులు మాత్రమే సరిపోవని ఆత్మహత్యకు దారితీసిన క్రియాశీల చర్య లేదా ప్రత్యక్ష చర్య కూడా అవసరమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భర్త వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న ఓ భార్య తరఫు బంధువులు వేసిన కేసు, ప్రతిగా భర్త వేసిన పిటిషన్ విచారణలో భాగంగా కోర్టుపై విధంగా వ్యాఖ్యానించింది. వేధింపులు లేదా క్రూరత్వానికి తగిన సాక్ష్యాధారాలు లేని పక్షంలో పెళ్లయిన ఏడేళ్లలోపు భార్య ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తిని దోషిగానిర్ధారించలేమని కోర్టు స్పష్టం చేసింది. హరియాణాకు చెందిన ఓ జంట 1992లో వివాహం చేసుకుంది. పెళ్లయిన నాటి నుంచి భర్త, అత్తమామలు వరకట్నం కోసం ఆమెను వేధించేవారని ప్రాసిక్యూషన్ పేర్కొంది. భర్త రేషన్ దుకాణం ప్రారంభించడం కోసం భార్యపై ఒత్తిడి తెచ్చాడు. భర్త, అత్తమామల వేధింపులు తాళలేక 1993 నవంబర్ 19న సదరు మహిళ విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. భర్త వేధింపులు తాళలేకే ఆమె ఆత్మహత్య చేసుకుందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. 1998లో కర్నాల్ అదనపు సెషన్స్ జడ్జి, పంజాబ్, హరియాణా హైకోర్టులు భర్తను దోషిగా నిర్ధారించాయి. కోర్టు తీర్పును సవాలు చేస్తూ భర్త సుప్రీం మెట్లు ఎక్కాడు. రెండున్నర దశాబ్దాలుగా నడిచిన ఈ కేసులో ఫిబ్రవరి 29న జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. పెళ్లయిన ఏడేళ్లలోపు మహిళ ఆత్మహత్యకు ప్రేరేపించే అంశాన్ని నియంత్రించే చట్టానికి సంబంధించిన సరైన సూత్రాలను అమలు చేయడంలో న్యాయస్థానాలు చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఆత్మహత్య ప్రేరేపణ ప్రాతిపాదికన వ్యక్తిని దోషిగా నిర్ధారించలేమని క్రూరత్వం, హింసించడం జరిగిందో లేదో తెలుసుకోవడంలో కోర్టులు జాగ్రత్తగా ఉండాలని బెంచ్ సూచించింది. అప్పీలుదారుడికి 1993లో కష్టాలు మొదలై 30 సంవత్సరాలపాటు కొనసాగి 2024లో ముగుస్తున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది.



# జెనీవా వేదికగా మరోమారు పాక్‌కు చెంపదెబ్బ

-ఘాటుగా విమర్శలను తిప్పికొట్టిన భారత్

తరంగాలు- జెనీవా,



అంతర్జాతీయ వేదికపై భారత్ ను దోషిగా నిలబెట్టాలని ప్రయత్నించిన పాకిస్థాన్ కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (జఔఊఖీఅ)లో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి భారత్ గట్టిగా బుద్ధిచెప్పింది. ఉగ్ర దాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూదిల్లీ మండిపడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు లేదని మరోసారి గట్టిగా హెచ్చరించింది. జెనీవా వేదికగా ఐరాస మానవ హక్కుల మండలి 55వ సమావేశం జరుగుతోంది. ఇటీవల ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్, తుర్కియే లేవనెత్తాయి. మానవ హక్కుల అణచివేత జరుగుతోందని నోరుపారేసుకున్నాయి. ఈ ఆరోపణలకు భారత్ దీటుగా బదులిచ్చింది. 'రైట్ టు రిప్లై' అవకాశం కింద ఈ మండలికి భారత కార్యదర్శి అనుపమ సింగ్ తాజాగా మాట్లాడుతూ.. పాక్ తీరును ఎండగట్టారు. భారత్‌పై అసత్య ఆరోపణలు చేయడానికి అంతర్జాతీయ వేదికను పాక్ దుర్వినియోగం చేయడం దురదృష్టకరం. ఆ దేశం తమ ప్రసంగంలో జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. వారికి మేం చెప్పేది ఒక్కటే..! కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ మా దేశ అంతర్భాగాలే. మా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ఆ దేశానికి ఎలాంటి హక్కు లేదు' అని అనుపమ స్పష్టం చేశారు. 2023 ఆగస్టులో పాకిస్థాన్‌లోని జరన్‌వాలా నగరంలో మైనార్టీలపై దారుణమైన దాడులు జరిగాయి. 19 చర్చిలను తగలబెట్టారు. 89 క్రిస్టియన్ నివాసాలను కాల్చివేశారు. అలాంటి వారు మానవహక్కుల గురించి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. వారు ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వారి రక్తంతో పాక్ తడిసిపోయింది. అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సొంత ప్రజల కష్టాలు తీర్చలేక ఆ ప్రభుత్వం విఫలమైంది. అలాంటి దేశం చేసే అసత్య ఆరోపణలపై మేం దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు' అని దాయాదిని కడిగిపారేశారు. ఇక, జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన తుర్కియేపైనా భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. 'పాక్ మాటలకు వంతపాడుతూ తుర్కియే కూడా మా దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం విచారకరం. భవిష్యత్తులో మరోసారి ఇలా జరగకుండా.. అనుచిత వ్యాఖ్యలకు వారు దూరంగా ఉంటారని విశ్వసిస్తున్నాం' అని అనుపమ తెలిపారు..

# పవన్ కల్యాణ్‌పై రోజా సెటైర్లు

- చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్నప్పుడే నువ్వు పాతాళానికి దిగజారిపోయావు

తరంగాలు-అమరావతి :



ఏపీ మంత్రి రోజా పవన్ కల్యాణ్ పై సెటైర్లు వేశారు. నిన్న పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా బహిరంగ సభలో పవన్ ఆవేశంతో మాట్లాడిన తీరుపై రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌ను పాతాళానికి తొక్కి వేస్తానని మాట్లాడిన తీరును చూస్తుంటే తీవ్ర ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు అర్థమవుతుందని అన్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్నప్పుడే నువ్వు పాతాళానికి దిగజారిపోయావని, ఊగిపోయి మాట్లాడితే ఓట్లురావు. అదే జరిగితే ఆర్ నారాయణమూర్తి ప్రధాన మంత్రి అయ్యేవాడని సెటైర్లు వేశారు. 175 అసెంబ్లీ సీట్లు, 25 పార్లమెంట్ స్థానాలున్న ఏపీలో ముష్టి 30 సీట్లుకూడా పొత్తుల్లో దక్కించుకోని పవన్ వైఎస్ జగన్ గురించి మాట్లాడడమా అంటూ విమర్శించారు. తనను ప్రశ్నించవద్దంటూ పవన్ వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ అనైతిక పొత్తులపై జనసేన నాయకులు, కార్యకర్తలు ఎందుకు ప్రశ్నించవద్దని అన్నారు. పార్టీ నిర్మాణాన్ని గాలికొదిలి చంద్రబాబు చుట్టూ తిరుగుతున్నాడని ఆరోపించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర సంఘటన

- చెట్టుకు వేలాడుతూ బాలికల మృతదేహాలు..
- బలవంతంగా మద్యం తాగించి ఆపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు




తరంగాలు-లక్నో :

ఇద్దరు బాలికల మృతదేహాలు చెట్టుకు వేలాడుతూ కనిపించాయి. వారితో బలవంతంగా మద్యం తాగించి ఆపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాలికల కుటుంబం ఆరోపించింది. దీంతో నిందితులైన ఇద్దరు యువకులతోపాటు కాంట్రాక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం అర్ధరాత్రి కొత్వాలి ప్రాంతంలోని గ్రామంలో ఒక చెట్టుకు వేలాడుతున్న 16, 14 ఏళ్ల వయసున్న బాలికల మృతదేహాలను స్థానికులు గుర్తించారు. కాంట్రాక్టర్ కుమారుడు, మేనల్లుడు వారిద్దరికి మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడ్డారని ఇటుక బట్టీలో పని చేసే బాలికల కుటుంబం ఆరోపించింది. దీనిని వీడియో తీయడంతో అవమానం తట్టుకోలేక ఇద్దరు బాలికలు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు బాలికల మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాంట్రాక్టర్, 18 ఏళ్ల అతడి కుమారుడు, 19 ఏళ్ల మేనల్లుడ్ని అరెస్ట్ చేశారు. సామూహిక అత్యాచారం, ఆత్మహత్యకు ప్రేరేపించడం, పోక్సో చట్టం సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లలో ఉన్న వీడియో క్లిప్స్‌ను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఇటుక బట్టీకి సుమారు 400 మీటర్ల దూరంలోని చెట్టుకు వేలాడుతూ బాలికల మృతదేహాలు కనిపించాయని వెల్లడించారు.

# భద్రాద్రి రామాలయంలో భారీ మోసం

-18 లక్షల నగదును పక్కదారి పట్టించిన ఘనుడు

భద్రాద్రి కొత్తగూడెం-తరంగాలు




భద్రాద్రి రామాలయంలో భారీ మోసం వెలుగుచూసింది. ఆలయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి చేసిన అవినీతి దందా ఆలస్యంగా బయటపడింది. మూడేళ్ల క్రితం సత్రం నిర్మాణానికి దాతలు రూ.18 లక్షల నగదును ఆలయానికి ఇచ్చారు. అయితే ఆ నిధులను సదరు ఉద్యోగి పక్కదారి పట్టించారు. భద్రాద్రి రామాలయం వద్ద గల సౌమిత్రి సదనం పక్కన నిర్మిస్తున్న సత్రానికి గత మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన దాతలు రూ.18 లక్షలు విరాళంగా అందజేశారు. రూ.18 లక్షలకు సంబంధించిన రసీదులు ఇవ్వాలని పలుమార్లు వారు అడిగినా ఆ కీలక అధికారి నుంచి సరైన సమాధానం రాలేదు. భయపడిన అధికారి వెంటనే నగదును తీసుకువచ్చి దాతలకు ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని భద్రాద్రి ఆలయ ఈవో రమాదేవికి దాతలు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దాంతో ఆ కీలక అధికారిపై ఈవో చర్యలు చేపట్టారని సమాచారం. ఈ విషయంపై ఈవో రమాదేవి మీడియాకు వివరాలు వెల్లడించారు. దాతలు విరాళం విషయంపై తనకు ఫిర్యాదు చేశారని.. అయితే డబ్బులను ఎవరికి అందజేశారో చెప్పలేదని ఆలయ ఈవో రమాదేవి అన్నారు. విరాళం పక్కదారి పట్టిన విషయం తన దృష్టికి రావడంతో సదరు అధికారి పైసలను డోనర్స్‌కు తిరిగి చెల్లించారు. రామాలయం ప్రతిష్ఠ దెబ్బతీసే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు



## దృశ్యం రీమేక్‌కు హాలీవుడ్ సంస్థ అంగీకారం

మలయాళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించిన చిత్రం 'దృశ్యం' ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం రీమేక్‌లలో మరో ఘనత సాధించింది. ఏకంగా హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, స్పానిష్‌లలో రీమేక్ చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో హాలీవుడ్‌లో రీమేక్ కానున్న మొదటి భారతీయ చిత్రంగా 'దృశ్యం' నిలిచింది. తొలుత మలయాళంలో రూపొందిన ఈ సినిమా అదే పేరుతో తెలుగు, హిందీలో, 'దృశ్య' పేరుతో కన్నడలో, 'పాపనాశం' పేరుతో తమిళ్‌లో తెరకెక్కి సత్తా చాటింది. దానికి సీక్వెల్‌గా రూపొందిన 'దృశ్యం 2' కూడా విజయవంతమైంది. దీంతో ఈ సిరీస్ చిత్రాల కథలు కొరియన్‌లో రీమేక్ చేశారు. అక్కడ కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు హాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన గల్ఫ్ స్ట్రీమ్ పిక్చర్స్, మరో నిర్మాణ సంస్థతో కలిసి 'దృశ్యం' కథలను హాలీవుడ్ ప్రేక్షకులకు అందించనుంది. ఇండియన్ సినిమా నిర్మాణ సంస్థ పనోరమ స్టూడియోస్ నుంచి ఈ చిత్రాల అంతర్జాతీయ రీమేక్ హక్కులను ఆ సంస్థ సొంతం చేసుకుంది. దీంతో హాలీవుడ్ 'దృశ్యం'లో నటీనటులుగా ఎవరు కనిపించనున్నారన్నది ప్రస్తుతం ఆసక్తిగా మారింది.ముందుగా.. 'దృశ్యం'ని మోహన్‌లాల్, మీనా ప్రధాన పాత్రల్లో దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. తెలుగులో వెంకటేశ్ హీరోగా శ్రీప్రియ పార్ట్ 1 తెరకెక్కించగా, పార్ట్ 2ను జీతూ జోసెఫ్ తెరకెక్కించారు. హిందీలో అజయ్ దేవ్‌గణ్, శ్రియ ప్రధాన పాత్రల్లో నటించారు. వేర్వేరు దర్శకులు వాటిని రూపొందించారు. తమిళ్ విషయానికొస్తే.. కమల్ హాసన్, గౌతమి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే మలయాళంలో 'దృశ్యం 3' రానుంది.

## బజరంగీ భాయిజాన్ కథను తిరస్కరించిన రాజమౌళి




బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ నటించిన సూపర్‌హిట్ చిత్రం 'బజరంగీ భాయీజాన్' భారీ విజయాన్ని నమోదు చేసుకున్న సంతగతి తెలిసిందే. కబీర్ ఖాన్ దర్శకత్వంలో 2015లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. పాకిస్తాన్‌కు చెందిన ఓ మూగ, చెవిటి చిన్నారిని.. తన స్వదేశానికి చేర్చడానికి భారతదేశానికి చెందిన యువకుడు చేసే సాహస యాత్రే ఈ సినిమా. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజమౌళి తిరస్కరించడానికి గల కారణాన్ని సినీ రచయిత, రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ తెలిపారు. 'నేను బజరంగీ భాయీజాన్ స్క్రిప్ట్ మొదట రాజమౌళికే వివరించాను. స్టోరీ వింటూ అతను కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ కథను నువ్వు తెరకెక్కిస్తావా? లేదా వేరే ఎవరికైనా దీనిని ఇచ్చేయనా? అని అడిగాను. మౌళి దానిని మరొకరికి ఇవ్వమని చెప్పాడు. సినిమా విడుదలైన తర్వాత తను నా దగ్గరకి వచ్చి 'మీరు సరైన సమయంలో నన్ను అడిగివుంటే నేనే చేసేవాణ్ణి. బాహుబలి లక్లైమాక్స్ షూటింగ్ ఒత్తిడిలో ఉన్నప్పుడు వచ్చి అడిగారు. దాంతో నేను చేయలేనని చెప్పాను. అదే మీరు ఓ పది రోజులు ముందుగాని, తర్వాతగాని అడిగి ఉంటే చేస్తాననే చెప్పేవాడిని' అన్నాడు. రాజమౌళి సల్మాన్‌ఖాన్‌తో సినిమా చేస్తాడా అన్నది చెప్పలేము. కానీ మంచి స్క్రిప్ట్ ఉంటే అతను ఏం చేస్తాడో చూడటం ఓ అద్భుతమే అని విజయేంద్రప్రసాద్ వెల్లడించారు. బజరంగీ భాయీజాన్ విడుదలై తొమ్మిది సంవత్సరాలు అవుతుంది. ఇటీవల ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు.' కథ మొదటి భాగం నుంచి మరో 8 సంవత్సరాల గతంతో ముడిపడి ఉంటుంది. బజరంగీ భాయీజాన్ వంటి మంచి హిట్ ఇస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు విజయేంద్రప్రసాద్.

## తల్లిదండ్రులు కాబోతున్న రణ్‌వీర్-దీపిక



బాలీవుడ్‌లో బెస్ట్ కపుల్‌గా పేరున్న దీపికా-రణ్‌వీర్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. తాము తల్లిదండ్రులు కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సెప్టెంబర్‌లో డెలివరీ డేట్ ఇచ్చినట్లు దీపిక పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతోంది. దీంతో సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో విడుదలైన 'రామ్ లీలా' కోసం దీపిక-రణ్‌వీర్ తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఈ సినిమా టైమ్‌లో దీపికతో ఆయనతో ప్రేమలో పడ్డారు. 2018, నవంబర్‌లో ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్న ఈ క్యూట్ కపుల్ తమ ప్రేమను శాశ్వతమైన అనుబంధంగా మార్చుకున్నారు. ప్రతి సందర్భంలోనూ మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా మెరిసిపోతూ.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమను తెలుపుతూ ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. 'రణ్‌వీర్‌కు, నాకు పిల్లలంటే చాలా ఇష్టం. పిల్లలతో మా కుటుంబాన్ని పరిపూర్ణం చేసుకోబోయే ఆ క్షణం కోసమే మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. చిన్నప్పట్నుంచి మా అమ్మానాన్నలు నన్ను ఎంతో క్రమశిక్షణతో, వినయంగా పెంచారు. రణ్‌వీర్ కూడా ఇలాంటి వాతావరణంలోనే పెరిగాడు. అందుకే మేమూ మా పిల్లల్ని సెలబ్రిటీ స్టేటస్‌తో సంబంధం లేకుండా సాధారణంగానే పెంచాలనుకుంటున్నాం. మంచి విలువల్ని నేర్పించాలనుకుంటున్నాం' అని తెలిపారు. ఇటీవల వీళ్లిద్దరూ 'కాఫీ విత్ కరణ్ సీజన్ 8'లో పాల్గొన్నారు. వాళ్ల పెళ్లికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. డిస్నీహాట్‌స్టార్ వేదికగా ప్రసారమైన ఆ ఎపిసోడ్‌లోనే తొలిసారి వీరి పెళ్లి వీడియో బయటకు వచ్చింది.




## సిన్సియర్ పోలీసాఫీసర్ కథ.. స్పిరిట్

'యానిమల్' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ప్రభాస్ హీరోగా ఆయన 'స్పిరిట్' తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా సందీప్ వంగా దీని గురించి మాట్లాడారు.

ఓ బాలీవుడ్ సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన 'స్పిరిట్'పై స్పందించారు. 'ప్రస్తుతం నేను ప్రభాస్‌తో చేయనున్న సినిమా పనుల్లో బిజీగా ఉన్నాను. అందరూ అనుకుంటున్నట్లు ఇది హారర్ స్టోరీ కాదు. ఓ నిజాయితీ కలిగిన పోలీస్ ఆఫీసర్ కథ. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనంతరం 'యానిమల్ పార్క్'ను రూపొందిస్తా. ప్రస్తుతానికి ఈ అప్‌డేట్ మాత్రమే ఇవ్వగలను' అని చెప్పారు. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారి ఖాకీ దుస్తులు ధరించి, లాఠీ ఝుళిపించనున్నారు. గతంలో నిర్మాత ఈ చిత్రం గురించి మాట్లాడుతూ ఇందులో మునుపెన్నడూ చూడని ప్రభాస్‌ని చూస్తారని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ చిత్రంపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ పోలీస్ డ్రామాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. ఎనిమిది భాషల్లో ఈ చిత్రం రానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్' చిత్రంతో బిజీగా ఉన్నారు. మారుతి దర్శకత్వంలో రొమాంటిక్ హారర్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలుగా నటిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు 'కల్కి 2898 ఏడీ' లో ప్రభాస్ నటిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా మే 9న విడుదల కానుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**